# అభివృద్ధికే పట్టం కట్టండి

- మూడోసారి ఆశీర్వదించండి
- రోడ్‌షోలో మంత్రి, బీఆర్ఎస్ అభ్యర్థి సబితాఇంద్రారెడ్డి



రోడ్ షోకు భారీగా హాజరైన ప్రజలు



కారు గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్న మంత్రి సబితా ఇంద్రారెడ్డి

బడంగ్‌పేట, నవంబర్26: మహేశ్వరంలో నియోజక వర్గంలో ప్రజల ఆశీర్వాదంతో బీఆర్ఎస్ జెండాను ఎగుర వేస్తామని మంత్రి బీఆర్ఎస్ అభ్యర్థి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయ కుండా మరింత బాధ్యతతో అభివృద్ధి పనులు చేపడుతామన్నారు. ఏ గ్రామానికి పోయినా ఏ బస్తీకి పోయినా ప్రజలు గులాబీ జెండాను గుండెలకు అద్దుకుంటున్నారని ఆమె పేర్కొన్నారు. ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందన్నారు. అభివృద్ధి కి ఓటు వేస్తామని ఓట్టు పెట్టి చెప్తున్నారన్నారు. నిరంతరం ప్రజల మధ్యన ఉండి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న వారికి పట్టం కడుతామని ప్రజలు వాగ్దానాలు చేస్తున్నారన్నారు. కారు గుర్తుకు ఓటు వేస్తామని, బీఆర్ఎస్ పార్టీని గెలిపిస్తామని కాలనీలలో ఏక గ్రీవ తీర్మానాలు చేయడం జరుగుతుందన్నారు.

**కాంగ్రెస్ పార్టీ వారంటిలేని గ్యారంటీలు కాదు...**

సీఎం కేసీఆర్ పెద్ద గ్యారంటీ ఉండగా వారెంటీలేని కాంగ్రెస్ గ్యారంటీలు ప్రజలకు ఎందుకని మంత్రి ఆరోపించారు. కర్ణాటక రాష్ట్రంలో ఇచ్చిన గ్యారంటీలు ఇచ్చి అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విఫలం చెందిన్నట్లు ఆమె పేర్కొన్నారు.



బడంగ్‌పేటలోని గుర్రంగూడ, నాదర్‌గుల్ రోడ్ షోలో అభివాదం చేస్తున్న మంత్రి సబితా ఇంద్రారెడ్డి

**అభివృద్ధికి పెద్ద పీట వేశాం..**

బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధికి పెద్ద పీట వేశామని మంత్రి అన్నారు. చెత్త డంపింగ్ యార్డును ఎత్తివేసి రూ.4కోట్లతో జిల్లా గ్రంథాలయం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సీఎం కేసీఆర్ మరోసారి సీఎం కేసీఆర్ కాగానే రూ.400లకే గ్యాస్ సిలిండర్ ఇస్తామన్నారు. సౌభాగ్య లక్ష్మి పథకం ద్వారా ప్రతి మహిళకు నెలకు మూడు వేలు ఇస్తామన్నారు. 93 లక్షల తెల్లరేషన్ కార్డు దారులకు బీమా సౌకర్యం కల్పిస్తున్నట్లు ఆమె తెలిపారు. గిడ్డంగుల సంస్థ చైర్మర్ రజనీసాయి, డిప్యూటీ మేయర్ ఇబ్రాం శేఖర్, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాంరెడ్డి, కోఆప్షన్ సమాఖ్య జ్యోతి అశోక్ , జగన్ మోహన్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, లక్ష్మారెడ్డి, రాజు,గిరీశ్, శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు.



రోడ్ షోలో మాట్లాడుతున్న మంత్రి,బీఆర్ఎస్ అభ్యర్థి సబితా ఇంద్రారెడ్డి

**కారు గుర్తుకు ఓటు వేయండి..**

బడంగ్‌పేట, నవంబర్26: మూడు నంబర్ కారు గుర్తు మీద ఓటు వేస్తే మూడో తేదీన వచ్చే ఎన్నికల ఫలితాలలో మూడో సారి ఎమ్మెల్యేగా విజయ కేతనం ఎగర వేయడానికి ప్రజలు ఆశీర్వదించాలని మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అశోక్ రెడ్డి కాలనీలో నిర్వహించిన రోడ్ షో కార్యక్రమంలో మంత్రి మాట్లాడారు. ప్రజలు మంత్రికి స్వాగతం పలికారు. గులాబీ జెండాను గుండెలకు అద్దుకొని కారు గుర్తుకు ఓటు వేయాలన్నారు. నిరంతరం ప్రజల కోసం పనిచేస్తున్న వారు కావాలా ప్రజలు గమనించాలన్నారు. ప్రజలు మోస పోకుండా అభివృద్ధికి పట్టం కట్టాలన్నారు. ప్రజా సంక్షేమం కోసం పాటు పడుతున్న కేసీఆర్‌ను ఆశీర్వదించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ యెల్చాల మమత సుదర్శన్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ మంజుల కుమార్ గౌడ్, కోఆప్షన్ సభ్యుడు జగన్ మోహన్ రెడ్డి, జంగయ్య, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌లో చేరికలు



మంత్రి సబితారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ నాయకులు

మహేశ్వరం, సెప్టెంబర్ 26: తెలంగాణకు బీఆర్ఎస్‌తోనే ఉజ్వల భవిష్యత్తు ఉందని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని రామరావు తండాకు చెందిన 30 మంది బీజేపీ నాయకులు బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అంగోతు రాజునాయక్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు దేవ్లా నాయక్ ఆధ్వర్యంలో మంత్రి సబితాఇంద్రారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మంత్రి వారికి బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ పాలనలో మహేశ్వరం నియోజక వర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందన్నారు. రానున్న ఎన్నికలలో మహేశ్వరం నియోజక వర్గంలో గులాబీ జెండా ఎగరడం ఖాయమన్నారు.

## గొల్ల కుర్మల సంక్షేమానికి ప్రభుత్వం కృషి



మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకుడు క్యామ మల్లేశ్

కందుకూరు. నవంబర్ 26 : ప్రభుత్వం గొల్ల కుర్మల సంక్షేమానికి కృషి చేస్తున్నట్లు బీఆర్ఎస్ పార్టీ నాయకులు క్యామ మల్లేశ్ తెలిపారు. ఆదివారం మండల పరిధిలోని లేమూరు లో గొల్ల కుర్మల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత పాలకులు గొల్ల కుర్మలను పట్టించుకోక పోవడం వల్ల నేడు ఎంతో వెనుబడి ఉన్నామని చెప్పారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం గుర్తింపు వచ్చిందని తెలిపారు. జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, హయత్‌నగర్ మాజీ జడ్పీటీసీ క్రిష్ణాగౌడ్, సర్పంచ్ పరంజోతి, ఉప సర్పంచ్ కొండల్‌రెడి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఎలుక మేఘనాథ్‌రెడ్డి,ఎమ్మార్పీఎస్ టీఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు చిన్నగాల్ల యాదగిరి పాల్గొన్నారు.

## కాంగ్రెస్, బీజేపీ నాయకులను తరిమికొట్టాలి



నియోజకవర్గంలో సబితాఇంద్రారెడ్డి చేసిన అభివృద్ధిని చూసి ఎమ్మెల్యేగా మరోసారి ఆశీర్వదించాలని సరూర్‌నగర్ డివిజన్ టీఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు ఇంటూరి అంకిరెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం సరూర్‌నగర్ డివిజన్‌లో ఇంటింటికి తిరుగుతూ కారు గుర్తుకు ఓటెయ్యాలని ఓటర్లను అభ్యర్థించారు. –ఆర్కేపురం, నవంబర్ 26 :

# సబితా ఇంద్రారెడ్డికి మద్దతుగా ప్రచారం

మహేశ్వరం, నవంబర్ 26: మంత్రి సబితా ఇంద్రారెడ్డి గెలుపు మహేశ్వరం నియోజక వర్గం అభివృద్ధికి మలుపు అని డబిల్‌గూడ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఏకుల రాములు అన్నారు. ఆదివారం డబిల్‌గూడ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మంత్రి సబితా ఇంద్రారెడ్డి గెలుపును కోరతూ గ్రామంలో ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని గ్రామ బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలు అభివృద్ధిని కోరుకుంటున్నారని అన్నారు. నియోజక వర్గమే ధ్యేయంగా అహర్నిశలుగా కృషి చేస్తున్న మంత్రి సబితా ఇంద్రారెడ్డిని ప్రజలు బ్రహ్మరథం పట్టి గెలిపించాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు దార జంగయ్య, తొంట రవీందర్, బొర్ర కర్ణాకర్, ఇస్తారి, పాండు పాల్గొన్నారు.



డబిల్‌గూడలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

**కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేది కల్లా..**

కందుకూరు. నవంబర్ 26 : రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేది కల్లా అని మంత్రి సబితాఇంద్రారెడ్డి తెలిపారు. మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన నాయకులు కలిశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని ఆ పార్టీ నాయకులు పగటి కలలు కంటున్నారని పేర్కొన్నారు. ఆ పార్టీ వచ్చేది లేదు సచ్చేది లేదని పేర్కొన్నారు. కార్యక్రమంలో అర్జునఅవార్డు గ్రహీత వెదిరె రవికాంత్‌రెడ్డి, బేతు రాంరెడ్డి. శివశంకర్ పాల్గొన్నారు.

సబితా ఇంద్రారెడ్డి గెలుపు కోసం మండలంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు జోరుగా ప్రచారం చేస్తున్నారు. ఇంటింటికీ వెళ్లి కారు గుర్తుపై ఓటు వేయాల్సిందిగా ప్రజలను కోరుతున్నారు.




అగర్‌మియగూడలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

**1657 మంది**

## ఓటు హక్కు వినియోగం

మహేశ్వరం, నవంబర్ 26: వివిధ శాఖల ఉద్యోగులు ఇప్పటి వరకు 1657 మంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని రిటర్నింగ్ అధికారి సూరజ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కు కోసం మొత్తం 4516 మంది నుంచి దరఖాస్తులు వచ్చాయన్నారు. వీటిలో 3884 దరఖాస్తులను ధ్రువీకరించడం జరిగిందన్నారు. ఇంకొంత మంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం ఉన్నదని ఆయన పేర్కొన్నారు.